w

# సెక్రటేరియల్ ఎబిలిటీస్ -1998

కింద ఇచ్చిన ప్రతీ ప్రశ్నలోనూ నాలుగేసి వాక్యాలు ఉన్నాయి. అయితే ప్రస్తుత క్రమంలో ఆ వాక్యాల మధ్య సమన్వయ, సంయోగ, సంబంధాలు లేవు. వాటిని సవరించి ఓ క్రమంలో రాస్తే అర్థవంతమైన పారాగ్రాఫ్ రూపొందుతుంది. అలా రూపొందించేందుకు ఆయా వాక్యాల్ని సరైన పద్ధతిలో అమర్చి వాటికున్న గుర్తులననుసరించి సమాధానాల్ని గుర్తించండి.

1. **a)** కాబట్టి మేం నదిలో ఈత కొట్టడానికి వెళ్లాలనుకొంటున్నాం.
   **b)** లోతు ఎక్కువగా లేకపోయినా ప్రవాహ వేగం చాలా ఎక్కువగా ఉంది.
   **c)** వేసవి కాలంలో ఆ రోజు ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంది.
   **d)** నదికి వెళ్లిన వెంటనే చొక్కాలు విప్పేసి అందులో దిగిపోయాం.
   1) b, a, d, c 2) c, a, d, b 3) d, a, b, c 4) c, d, b, a

2. **a)** వణకడం ఓ విశిష్టమైన వ్యాయామం
   **b)** అదే సమయంలో మీ శరీరంలో వేరొకటి ఘటిస్తుంది
   **c)** అకస్మాత్తుగా చర్మం కింద వేడి రక్తాన్ని ప్రవహింపచేసే రక్తనాళాలు మూసుకుపోతాయి.
   **d)** మీకు తెలియకుండానే అది జరిగిపోతుంది.
   1) c, d, a, b 2) d, a, b, c 3) a, d, b, c 4) c, b, d, a

3. **a)** అతడు తోడేలు తోడేలు అని అరిచాడు. జనం అతడికి సహాయం చేయడానికి పరుగెత్తారు
   **b)** అతడు జీవితంలో ఏకాకి అయిపోయాడు.
   **c)** ఆ అబ్బాయి గొర్రెలను మేపేవాడు
   **d)** అది కుయుక్తి అని గ్రహించి వారు అతనిపై కోప్పడ్డారు.
   1) d, c, a, b 2) b, c, a, d 3) c, b, a, d 4) c, a, b, d

4. **a)** తన ధైర్యసాహసాలని ప్రదర్శించి ఎనలేని కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నాడు.
   **b)** తన సైన్యానికి నాయకత్వం వహించి అక్కడికి చేరుకున్నాడు.
   **c)** అలెగ్జాండర్ పర్షియాను జయించాలని దృఢనిశ్చయంతో
   **d)** డేరియస్ పర్షియా చక్రవర్తి
   1) d, a, c, b 2) a, c, d, b 3) a, d, b, c 4) a, b, d, c

w

5. **a)** నేను అతనితో వెళ్ళలేదు

**b)** నాస్నేహితుడు నిన్న సాయంత్రం సినిమా చూపిస్తానన్నాడు.

**c)** ఆ సినిమాలో నటన చాలా బాగుందని అతను అభిప్రాయ పడ్డాడు.

**d)** అతనుఆ సినిమా కథ నాకు చెప్పాడు.

1) a, c, b, d 2) a, c, d, b 3) d, b, c, a 4) b, a, d, c

6. **a)** భూటాన్‌లోని పారో లోయ అభివృద్ధి చెందుతోంది

**b)** అక్కడి రహదారులను భారత ప్రభుత్వం నిర్మించింది

**c)** దానికి పశ్చిమాన అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలు ఉన్నాయి

**d)** భూటాన్ హిమాలయాలకు, ఈశాన్య శిఖరాలకు మధ్య ఉంది

1) a, d, b, c 2) d, c, a, b 3) d, b, c, a 4) a, c, d, b

7. **a)** వైద్యుడు అతనికి కొన్ని మందులు ఇచ్చారు

**b)** చైతన్యకు విపరీతంగా తలనొప్పి వచ్చింది

**c)** అది అతడికి విముక్తిని ఇచ్చింది

**d)** అది చాలా చేదుగా ఉంది.

1) a, b, c, d 2) b, a, d, c 3) a, d, b, c 4) b, d, a, c

8. **a)** చంద్రగ్రహం జీవరాశులు లేని ప్రపంచం.

**b)** ఆ గ్రహంపై నీటి జాడల్ని తెలుసుకోవాలంటే టెలిస్కోప్ ఉపయోగించాలి.

**c)** కానీ టెలిస్కోపు పర్వతాలను, మైదానాలను మాత్రమే చూపిస్తుంది.

**d)** భూమికి చంద్రుడు చాలా దూరంలో ఉన్నందువల్ల టెలిస్కోపు అక్కడి జీవరాశిని చూపించలేకపోవచ్చు

1) a, d, b, c 2) a, b, a, d 3) b, c, d, a 4) b, a, c, d

9. **a)** నాయకుడికి మారుపేరు గాంధీజీ

**b)** మన మధ్య ఉన్న మతభేదాలను మరిచిపోయుంటే, 1947 కన్నా ముందే స్వాతంత్ర్యం సంపాదించుకునే వాళ్లం.

**c)** శక్తివంతమైన బ్రిటిష్ బలగాలతో భారతీయులు పోట్లాడవలసి వచ్చిందని ఎవరికీ తెలియదు

**d)** ప్రజలు మొదట అహింస శక్తిని గుర్తించలేదు. కానీ అతడు దాన్ని నమ్మాడు.

1) a, c, d, b 2) a, d, b, c 3) d, a, b, c 4) c, b, a, d

SAKSHI

10. **a)** అక్బర్‌కు సామ్రాజ్యం ఉంది కానీ కుమారుడు లేడు

**b)** అక్బర్‌కు ఓ పుత్రుడు జన్మించాడు

**c)** అతడు షేఖ్ సలీం చిస్తీ వద్దకు వెళ్లాడు

**d)** రాకుమారుడికి అతడు సలీం అని పేరు పెట్టాడు

1) b, c, a, d 2) d, c, b, a 3) a, c, d, b 4) a, b, c, d

11. **a)** మీరు ధర మాత్రమే కాక ఆర్థిక చార్జీలనూ చెల్లించాలి

**b)** కారు ధర ఈ రోజుల్లో చాలా అధికం

**c)** ఆ తర్వాత దానిని నడపడానికి పెట్రోల్ కొనాల్సి ఉంటుంది

**d)** కారును కలిగిఉండడం గొప్పవారనే అభిప్రాయం ఉంటుంది.

1) c, a, b, d 2) d, b, a, c 3) b, d, a, c 4) a, c, b, d

12. **a)** అవి మరింత క్లిష్టంగా అవుతుంటాయి

**b)** దీనికి చాలా సమయం కావాలి

**c)** భాషాధ్యయనం విసిగించేది

**d)** దానికి ఎన్నో రూపాలు ఉన్నాయి

1) d, b, c, a 2) c, b, d, a 3) b, c, d, a 4) a, b, d, c

13. **a)** జార్జి కొంత డబ్బు అప్పు తీసుకోవాల్సి వచ్చింది

**b)** జార్జి తన తండ్రికి పోయిన నెలలో కబురు చేశాడు.

**c)** తనకి కొంత డబ్బు కావాలని అతను అడిగాడు

**d)** ఇప్పటి వరకూ అతడి తండ్రి నుంచి జవాబులేదు.

1) b, d, c, a 2) b, d, a, c 3) b, c, d, a 4) a, c, d, b

14. **a)** నెపోలియన్ కార్సికన్ జాతికి చెందినవాడు

**b)** అతను తనకి తాను చక్రవర్తిగా ప్రకటించుకున్నాడు

**c)** అతను చాలా తెలివైనవాడు

**d)** అతను రిపబ్లికన్ సైన్యంలో చేరాడు

1) a, b, c, d 2) a, c, d, b 3) a, d, c, b 4) a, d, b, c

15. **a)** అకస్మాత్తుగా జల్లు కురిసింది **b)** ఆమె దగ్గర గొడుగు లేదు

**c)** మాల కొత్త దుస్తులు వేసుకొని బజారుకు వెళ్లింది **d)** ఆమె పూర్తిగా తడిసిపోయింది

1) c, b, a, d 2) a, b, c, d 3) c, a, b, d 4) c, b, d, a

SAKSHI

16. **a)** నేను నా ఇద్దరు సోదరులతో కలిసి జాతీయ పార్కులోని రేంజర్ స్టేషన్ వద్దకు చేరుకునే సరికి చీకటి పడిపోయింది

**b)** మేం హైకింగ్ బూట్లు, బ్యాగులు సర్దుకుని కేవలం ఒక ఫ్లాష్ లైట్‌తో ట్రయల్‌కు బయలుదేరాం

**c)** రేంజర్ కేంపింగ్ పర్మిట్లను జారీ చేస్తూ, ఎలుగుబంట్లు ఉంటాయని జాగ్రత్తగా వెళ్లమని హెచ్చరించాడు

**d)** మేము అడవిలోకి నడుస్తుంటే రకరకాల శబ్దాలు వినిపించాయి.

1) c, b, d, a 2) c, d, a, b 3) a, c, b, d 4) b, a, c, d

17. **a)** ఓ కాకి మాంసం ముక్కను దొంగిలించింది.

**b)** నక్క ఆ కాకిని పొగడ్తల్లో ముంచి, కాకిని పాడమని కోరింది.

**c)** ఆ కాకి మాంసపు ముక్కను తినేందుకు ఓ కొమ్మపై కూర్చుంది

**d)** ఆ తెలివి తక్కువ కాకి పాడడానికి నోరు తెరవగానే, మాంసపు ముక్క కిందపడి పోయింది

1) a, b, c, d 2) c, d, a, b 3) a, c, b, d 4) a, d, b, c

18. **a)** దొంగ ప్రయాణీకులకు దొరికిపోయాడు

**b)** అతడు వదిలివేయమని కోరాడు

**c)** అతన్ని పోలీసులకు అప్పగించారు

**d)** అతన్ని వారు విపరీతంగా కొట్టారు

1) a, c, d, b 2) a, d, c, b 3) a, b, c, d 4) a, d, b, c

19. **a)** ఓ ధనికుడి ఇంటికి బెస్తవాడు చేపలు తెచ్చాడు

**b)** వాకిటి కావలివాడు ఏబది కొరడా దెబ్బలను తినాల్సి వచ్చింది

**c)** బెస్తవాడు వంద కొరడా దెబ్బలు కోరాడు

**d)** వాకిటి కావలివాడు బహుమానంలో సమభాగాన్ని కోరాడు

1) a, c, d, b 2) a, d, c, b 3) c, d, a, b 4) a, c, b, d

20. **a)** ప్రతి పట్టణానికి కొన్ని సంరక్షణ సమస్యలుంటాయి. మన పట్టణం అందుకు మినహాయింపు కాదు

**b)** మన వీధులు మహాదారుణమైన స్థితిలో ఉన్నాయి

**c)** ఇవి ఆగ్రహం కలిగించే సమస్యలు, కాని అన్నిటిలో మిక్కిలి పెద్దసమస్య మన నగర వీధులది.

**d)** మన పార్కుల నిర్వహణ సరిగా లేదు. వర్షం పడినప్పుడు మన మురికి కాలువలు నిండిపోతాయి. పక్క దారుల్లో చెట్లు వేళ్ళు నిండిపోతాయి

1) b, d, c, a 2) c, b, a, d 3) d, b, a, c 4) a, d, c, b

SAKSHI

21 నుంచి 27 వరకు ఉన్న ప్రశ్నల్లో వరస క్రమంలో ఇచ్చిన సంఖ్యలకు తరవాతి సంఖ్యల్ని కనుగొనండి.

21. **8, 11, 14, 16, 18, ?**
1) 19 2) 20 3) 15 4) 21

22. **12, 10, 18, 16, 24. 22. ?**
1) 20 2) 26 3) 28 4) 30

23. **32, 8, 16, 4, 8, ?**
1) 1 2) 2 3) 10 4) 12

24. **13, 27, ?, 111, 223**
1) 54 2) 55 3)56 4) 40

25. **1, 6, 17, 45, 118, ?**
1) 138 2) 163 3) 191 4) 135

26. **11, 14, 17, 13, ?**
1) 11 2) 15 3) 19 4) 12

27. **3, 5, 9, ?, 33, 65**
1) 17 2) 13 3) 16 4) 11

28. కింది వాటిలో అదే తరగతికి చెందిన సమూహం?
1) BFGN 2) HLPT 3) KOSW 4) GKNR

29. **$(50.5)^2 - (49.5)^2 = ?$**
1) 1000 2) 200 3) 100 4) 10

30. ఓ కోడ్ భాషలో **ABILITY**ను **CDKNKUA** రాస్తే **LABILITY**ను ఏ విధంగా రాయవచ్చు?
1) NCDKNKVA 2) NDCKNKNZ 3) NDCKVKNZ 4) CDKNKVA

31. ఒక సంఖ్యలో సగాన్ని ఆ సంఖ్యలో 1/3 వంతుకు కలిపితే ఆ సంఖ్య 20 అవుతుంది. అయితే ఆ సంఖ్య ఏది?
1) 20 2) 24 3) 30 4) 34

w

**32. ఎ) 1/1000, బి) 1/1001లలో**

1) బి పెద్దది
2) ఎ, బి, లు రెండు సమానం
3) ఎ పెద్దది
4) పై సమాచారం ద్వారా ఏమి నిర్ణయించలేం

**33. L + M = 50, L + M + N = 90 అయితే N విలువ?**


1) 20
2) 30
3) 40
4) 50

**34. a + b + ax + bx = ? భాజకం?**


1) a
2) b
3) a + x
4) 1 + x

**నిర్దేశాలు: 35 నుంచి 40 వరకు ఉన్న ప్రశ్నల్లో క్రమాన్ననుసరించి సరైన చిత్రాన్ని ఎంచుకోండి.**


35.





36.






37.




w

38. 

39. 

40. 

41. కింది వాటిలో 0.75 కంటే పెద్దదైన భిన్నాన్ని గుర్తించండి?

1) 59/159 2) 37/93 3) 137/180 4) 33/89

42. రెండు సంఖ్యల గ.సా.భా. కంటే వాటి క.సా.గు 28 రెట్లు ఎక్కువ. వాటి క.సా.గు., గ.సా.భా.ల మొత్తం 1740. ఆ నంబర్లలో ఒకటి 240 అయితే రెండో సంఖ్య?

1) 390 2) 400 3) 410 4) 420

43. $(625)^{0.13} \times (25)^{0.24} =$

1) 25 2) 20 3) 15 4) 5

w

w

44. ఏడు సంఖ్యల మొత్తం 235. మొదటి మూడు సంఖ్యల సరాసరి 23. చివరి మూడు సంఖ్యల సరాసరి 42. అయితే మిగిలిన సంఖ్య?

1) 40 2) 35 3) 42 4) 37

45. ఓ చక్ర వ్యాసం 1.4 మీటర్లు. ఆ చక్రం 5 సెకన్లలో 10 చుట్లు తిరిగితే దానివేగం 5 గంటలకు ఎంత ఉంటుంది?

1) 30.14 2) 30.68 3) 31.48 4) 31.68

46. $\frac{x}{2y}=\frac{3}{2}$ అయితే $\frac{2x+y}{x-2y}$ విలువ ఎంత?

1) $1\frac{1}{7}$ 2) 7 3) 6 4) $\frac{1}{6}$

47. 2/5 శాతానికి సమానమైన భిన్నం?

1) 1/125 2) 1/40 3) 1/500 4) 1/250

48. ఓ సంఖ్య 4/5వ భాగం 64. అయితే ఆ సంఖ్యలో సగం?

1) 32 2) 16 3) 40 4) 80

49. 5 పురుషులు (లేదా) 9 మంది స్త్రీలు ఓ పనిని 19 రోజుల్లో పూర్తి చేస్తే, 3 పురుషులు, 6 స్త్రీలు కలిసి ఆ పనిని చేయడానికి పట్టే కాలం?

1) 10 రోజులు 2) 12 రోజులు 3) 13 రోజులు 4) 15 రోజులు

50. 1, 1800లతో సహా 1800 ధన భాజకాల సంఖ్య?

1) 12 2) 18 3) 24 4) 36

51. ఓ తరగతిలో 100 విద్యార్థులు ఉన్నారు. వారిలో 50 మంది ఇంగ్లిష్, 45 మంది హిందీ, 40 మంది తెలుగులో ఉత్తీర్ణులయ్యారు. మూడింటి నుంచి రెండింటిలో మాత్రమే ఉత్తీర్ణులైన వారి సంఖ్య 32, మూడింటిలోనూ తప్పిన వారి సంఖ్య 1. అయితే మూడింటిలోనూ ఉత్తీర్ణులైన వారి సంఖ్య?

1) 2 2) 4 3) 8 4) 12

w

w

52. A, B వయసుల నిష్పత్తి 2:5, 8 సంవత్సరాల తర్వాత వారి వయసుల నిష్పత్తి 1:2 అయితే వారి వయస్సుల మధ్య భేదం?

1) 24 సం॥ 2) 26 సం॥ 3) 28 సం॥ 4) 30 సం॥

53. రెండు వృత్త వ్యాసార్థాల నిష్పత్తి 1 : 3 అయితే వాటి వైశాల్యాల నిష్పత్తి?

1) 1:3 2) 1:6 3) 1:12 4) 1:9

54. చుట్టుకొలత 80 సెం.మీ. ఉన్న చతురస్రానికి, మరో దీర్ఘచతురస్రానికి మధ్య వైశాల్యాల వ్యత్యాసం 100 చదరపు సెం.మీ. అయితే, దీర్ఘచతురస్ర భుజాల కొలత?

1) 30, 10 2) 28, 12 3) 24, 16 4) 32, 8

55. $x_1, x_2, x_3, x_4$ ధనపూర్ణ సంఖ్యల గుణశ్రేణి. $x_1 x_2 x_3 = 729$ అయితే $x_4$ =

1) 27 2) 54 3) 81 4) 126

56. ఓ అంకశ్రేణిలో 6 అంకెలున్నాయి. వాటి మొత్తం 3. మొదటి పదం మూడో పదానికి 4 రెట్లు అయితే శ్రేణిలో 5వ పదం

1) – 15 2) – 3 3) 9 4) – 4

57. ఓ నిచ్చెనను గోడకు ఆన్చి దాని ఆధారాన్ని గోడ నుంచి 5 మీ. దూరంలో ఉంచగా అది గ్రౌండు నుంచి 12 మీటర్ల ఎత్తుకు చేరింది. అయితే నిచ్చెన పొడవు?

1) 11 మీ. 2) 12.5 మీ. 3) 11.5 మీ. 4) 13 మీ.

58. A = (1, 2, 3, 4, 5), B = (0, 3, 5), C = (2, 3, 4) $A - (B \cup C)$ = ?

1) (2, 3, 4, 5) 2) (1) 3) (0, 13) 4) (1, 3, 5)

59. $\sqrt[3]{0.000216}$ విలువ?

1) 006 2) 0.6 3) 0.04 4) 0.06

60. కొంత సొమ్ము చక్రవడ్డీ చొప్పున మూడు సంవత్సరాల్లో ₹ 10,648, 2 సంవత్సరాల్లో ₹ 9,680 అయితే వడ్డీ రేటు?

1) 5 శాతం 2) 10 శాతం 3) 15 శాతం 4) 20 శాతం

w

w

61. సూచనలు: కింద ఇచ్చిన వ్యాసాన్ని సమగ్రంగా చదివి తర్వాత ఇచ్చిన 61–70 ప్రశ్నలకు సరైన సమాధానాల్ని గుర్తించండి.

భారతదేశంలో యాచకవృత్తి అనేది అతి పెద్ద స్థాయిలో కొనసాగుతోంది. ఇది సాంఘిక దురాచారాల్లో ఒకటిగా పేర్కొవచ్చు. భారతీయ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 2000 పైగా యాచకులుగా మారిపోతున్నారు. పేదరికంలో ఉన్న ప్రజలు రోడ్డు కార్మికులుగా, మార్కెట్లో తాత్కాలిక సహాయకులుగా, గృహావసరాలకు సేవకులుగా పని చేస్తున్నారు. అలాంటి పనులు చేయలేనివారు యాచకులుగా మారుతున్నారు.

కుటుంబ విచ్ఛిత్తి వల్ల పిల్లలు చెడు తిరుగుళ్లకు అలవాటు పడడం, కుటుంబ పెద్ద చనిపోవడం లేదా, పారిపోవడం వల్ల యాచకవృత్తి ప్రబలుతోంది. కొంత మంది పిల్లలు పోషణ కోసం చేసే పనులు వారిని వ్యాధులకు గురిచేయడం వల్ల ప్రయోజకులైన వారిగా వారు రూపొందలేకపోతున్నారు.

ఈ కారణాలు సృష్టించిన సమస్య రెండు విధాలుగా బలపడుతోంది. మొదటిది సార్వజనిక స్థలాల్లో నిరంతరం బహిరంగంగా యాచించడం వల్ల, రెండోది వారి జీవనశైలికి సంబంధించిన మానసిక పరిస్థితుల వల్ల. వీటి వల్ల యాచకులు పరువు, ఆత్మగౌరవం లాంటి సామాన్య మానవ విలువలను క్రమంగా కోల్పోతున్నారు. ఈ కారణంగా యాచన వారికి ఆమోదయోగ్య జీవన విధానం అయిపోతుంది.

తనకున్న భౌతిక, మానవ వనరులను సమాజం తప్పక వాడుకోవాలి. పని చేయగలిగిన వారందరికీ తగిన ఉద్యోగాలను సమకూర్చాలి. వికలాంగులకి చేయూతనిచ్చి వారు సమాజంలో గౌరవంగా బ్రతికేందుకు కృషి చేయాలి.

**61. పై గద్య పరిచ్ఛేదానికి కింది వాటిలో ఏ శీర్షిక అత్యధిక యోగ్యంగా ఉంటుంది?**

1) ఆర్థిక అసమానత　　2) సాంఘికంగా వెనుకబడుట

3)భిక్షమెత్తుకొనుట　　4) నిరుద్యోగం

**62. యాచనకు పూనుకోవడం అంటే?**

1) యాచనలో విశ్వసించడం　　2) యాచనలో వర్థిల్లచేయడం

3) యాచనను ప్రోత్సహించడం　　4) యాచనా వృత్తినవలంబించడం

**63. రూపం శిథిలమైన పిల్లలు అనే పదాలకు దగ్గరి అర్థం?**

1) రూపం చెడచబడిన　　2) సందడి చేయు

w

3) తుంటరి 4) అశిక్షిత

**64. వికలాంగులు అనే పదానికి అర్థం?**

1) కఠిన శ్రమ చేయువారు
2) అవంగులు
3) జాగ్రత్తగా ఎంపిక చేయబడ్డవారు
4) పేదుల

**65. కింది వాటిలో సహనం అనే పదానికి వ్యతిరేక పదం?**

1) సహాయత 2) అసహనం 3) ప్రోత్సాహం 4) అనుమతి

**66. నాల్గో పారాగ్రాఫ్ చివరి వాక్యంలో అంతరార్థం?**

1) రచయిత యాచన పక్షానికి అనుకూలడు
2) రచయిత యాచనను సమర్థించుకున్నాడు
3) రచయిత యాచనకు ఉన్న యదార్థ కారణాలను వివరిస్తున్నాడు
4) పైవేవీ కావు

**67. పిల్లల చెడు తిరుగుళ్ళకు అర్థం సూచించండి?**

1) పాఠశాలకు ఇంటికి దూరంగా ఉండడం
2) తల్లిదండ్రులచే పిల్లలు చక్కగా ప్రేమించబడడం
3) పిల్లలు కష్టించి చేసే పని
4) పిల్లలు గౌరవించబడుట

**68. రచయిత భావన ప్రకారం యాచకవృత్తికి ఉన్న అర్థం?**

1) సామాజిక నేరం
2) సాంఘిక – ఆర్థిక నేరం
3) ఆర్థిక నేరం
4) సంక్లిష్ట సాంఘిక నేరాల సూచన

**69. 5వ పేరాగ్రాఫ్‌లో రచయిత దేని గురించి చర్చించాడు?**

1) యాచకవృత్తిని ఎలా నియంత్రించాలి అన్న విషయం
2) సమాజంలోని వనరులను చక్కగా ఎలా ఉపయోగించుకోవాలి
3) సంఘంలో యాచకవృత్తి నిషేధం
4) సాంఘిక – ఆర్థిక నేరాలను నియంత్రించడం

w

70. రచయిత తన వ్యాసంలో వెలిబుచ్చిన అభిప్రాయం?

1) భారతదేశంలో యాచకుల వర్ణన
2) వికలాంగుల సహాయం కోసం ప్రార్థన
3) యాచక సమస్యకు చక్కటి పరిష్కారాన్ని సూచించడం
4) సాంఘిక అవలోకనం కలుగచేయడం

**గద్యభాగం : (71–80) కింది గద్యభాగాన్ని చదివి కింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులివ్వండి**

సమతౌల్య వ్యవస్థలో భాగాలైన జీవావరణ, పర్యావరణ రంగాల్లోని భూమి, నీరు, గాలి, ఇతర జీవప్రాణులు వాటి సమతుల్యాన్ని పాటిస్తాయి. ఈ సమతౌల్యాన్ని కకావికలం చేయడానికి ఓ బిందువు మరో బిందువుపై ఒత్తిడికి గురిచేస్తుంది. కొన్నిసార్లు అనుకోకుండా గొలుసుచర్య జరుగుతుంది. అది గతంలో జరుగుతుండేది, కాని నేడు పరిస్థితులు మారిపోయాయి. ప్రాచీన నాగరికతలు నెలకొన్న చాలా వ్యవసాయ భూముల్లో అవి లేవు. ఉదాహరణకు టైగ్రిస్, యూఫ్రటీస్ లోయలు లేదా దక్షిణ అమెరికా. దీనికి కారణం భూమిని అసమాన పద్ధతిలో లేదా జాగ్రత్త వహించడం ఉపయోగించడం.

నేటి సాంకేతిక ప్రపంచం ఒకే ఒక వ్యవస్థగా పని చేస్తుంది. ప్రకృతిపై భారాలు అధికమయ్యాయి. అంతేగాక జనాభా పెరిగిపోవడంతో ఒతిళ్ళు పెరుగుతూనే ఉన్నాయి. వీటన్నిటి ప్రభావం వల్ల భూమి స్వరూపం ఊహించలేనంతగా మారిపోతుంది.

ప్రకృతి సమతౌల్యత లేని, కాలుష్యం వాటిని ఏ విధంగా ప్రభావితం చేస్తోంది? ఇవి కార్బన్, నత్రజనుల వాతావరణ సైకిళ్ళు. వాతావరణం నత్రజని (78%), ఆమ్లజని (21%), బొగ్గు పులుసు వాయువు (0.3%), ఇతర వాయువుల, నీటి ఆవిరిని సూర్యశక్తిని వినియోగించుకొని కిరణజన్యసంయోగక్రియ జరుపుతాయి. కిరణజన్య సంయోగక్రియలో వాటిని జైనిక పదార్థాలుగా మార్చి ప్రాణవాయువును వాతావరణంలోకి వదలుతాయి. స్తరిత భూమి అడుగున పూడుకుపోయి కుళ్లుతున్న మృత జీవరాశుల్లోని ్ద జైవిక పదార్థం బొగ్గు, పెట్రోల్ లాంటి శిలాజ ఇంధనాలుగా మారతాయి, ప్రాణవాయువు సాహచర్యంతో దగ్ధమై బొగ్గుపులుసు గాలిని విడుదల చేస్తాయి.

71. భూమిని దుర్వినియోగం చేయడం వలన సమస్య?

1) ధ్యాస మివ్వదగింది
2) ప్రాచీనమైంది
3) వర్తమాన కాలంలోనే ఏర్పడినట్టిది
4) కేవలం స్థానికమైంది

w

w

72. పరిచ్ఛేదమందలి విక్షోభం కలుగచేయడానికి అనే పదానికి అర్థం?
1) ఆపద 2) అస్తవ్యస్తమగుట 3) క్షోభం కలుగచేయుట 4) అఘాతం

73. నేల, నీరు, గాలి, జీవరాశి వ్యవస్థ?
1) సాధారణంగా సంతులనం కలిగి ఉండదు
2) నిరంతర ఒత్తిడిని ప్రదర్శిస్తుంది
3) స్వయంభరితమైంది
4) అపుడపుడు మాత్రమే క్రియాశీలిగా వ్యవహరిస్తుంది

74. పరిచ్ఛేదమందలి సాహచర్యంతో అనే పదాన్ని సూచించేది?
1) భాగస్వామ్యంగా 2) మిశ్రితంగా 3) సహాయంతో 4) సహకారంతో

75. ప్రోద్యోగిక పరివర్తనలు భూమిని మార్చగలిగింది?
1) తాత్కాలికంగా 2) చాలా స్వల్పంగా 3) తిరుగు లేనట్టు 4) మిక్కిలి త్వరగా

76. పరిచ్ఛేదంలోని బహుళీకృత ప్రభావం పదానికి అర్థం?
1) గమనింపదగినంత ప్రభావం 2) శక్తివంతమగు ప్రభావం
3) ముఖ్యమైన ప్రభావం 4) మహత్వ పూర్ణమైన ప్రభావం

77. పరిచ్ఛేదం ఇచ్చే ప్రధాన సందేశం?
1) మానవుడు పూర్వపు నాగరికత విధానాలను తిరిగి అనుసరించాలి
2) ప్రపంచమెంత విశాలమైనదనగా ఒకచోట ఏర్పడే మార్పుల వల్ల మరోచోట మార్పులు కావు
3) ప్రకృతి సంతులనానికి విక్షోభం కలుగచేస్తే ఊహించని, హానికర పరిణామాలు ఏర్పడుతాయి.
4) ప్రకృతి సంతులనం పట్ల నేటి ప్రోద్యోగీకృత ప్రంచం తగు ధ్యానాన్ని ప్రదర్శించడం లేదు.

78. పై గద్య భాగంలో అసమాన పద్ధతికి వ్యతిరేక పదం?
1) జాగ్రత్త 2) సమాన పద్ధతి 3) సరైన ఉపయోగం 4) ఏదీ కాదు

79. పచ్చని చెట్లలో జరిగే కిరణజన్య సంయోగక్రియకు అవసరమైనవి?
1) బొగ్గుపులుసు వాయువు, నీటి ఆవిరి, సౌరశక్తి
2) ఆమ్లజని, నీటి ఆవిరి, సూర్యశక్తి 3) నత్రజని, నీటి ఆవిరి, సూర్యశక్తి
4) నాశనం చెందే శరీరాల్లోని ఆమ్లీకృత పదార్థాలు

w

w

80. గద్య భాగంలో ఉపయోగించి స్వంత సమతౌల్య వ్యవస్థ అంటే?

1) స్వంతంగా నిర్వహించుకొనే వ్యవస్థ
2) కొంత కాలమే ఉండి నశించిపోయే వ్యవస్థ
3) అలా కొనసాగుతూ ఉండే వ్యవస్థ
4) నాశనం చెందే శరీరాల్లోని ఆమ్లీకృత వ్యవస్థ

81. ఎ అనే ఒక ప్రయాణికుడు తూర్పుకు 6 కి.మీ. ప్రయాణించి అక్కడి నుంచి కుడికి తిరిగి 3 కి.మీ. ప్రయాణించి మళ్లీ కుడికి తిరిగి 6 కి.మీ. ప్రయాణించాడు. ఇప్పుడు ఎ తన ప్రారంభ స్థానానికి ఎంత దూరంలో ఉన్నాడు?

1) 6 కి.మీ.
2) 9 కి.మీ.
3) 4 కి.మీ.
4) 10 కి.మీ.

82. ఒక లైనులో ఎ, బి, సి, డిలు నిల్చుని ఉన్నారు. ఎ, బికి కుడివైపు ఎ కి సి కుడివైపున డి, సికి ఎడమ వైపున అయితే పూర్తిగా ఎడమ కాదు. ఇప్పుడు వారు నిల్చున్న పద్ధతి ప్రకారం కింద సమాధానాల్లో సరైనది గుర్తించండి?

1) డిసిఎబి
2) బిడిఎసి
3) బిఎసిబి
4) బిఎడిసి

83. సుమతి కంటే వయస్సులో లత ఓ సంవత్సరం చిన్నది. సుమతి వయస్సులో రజని కంటే రెండు సంవత్సరాలు పెద్దది. రాజు వయస్సులో రజని కంటే రెండు సంవత్సరాలు పెద్దవాడు. రాజు రజని కంటే ఓ సంవత్సరం పెద్దవాడు. అయితే వీరిలో అందరికంటే తక్కువ వయసు కలిగి ఉన్నవారు?

1) సుమతి
2) లత
3) రజని
4) రాజు

84. ఓ డాక్టర్ రోగికి 4 మందు బిళ్లలు ఇచ్చి వాటిని ప్రతి అరగంటకు ఒకటి చొప్పున వెంటనే మొదలు పెట్టి తీసుకోవాలని చెప్పాడు. రోగికి, ఆ నాలుగు మందు బిళ్లలు వేసుకోవడానికి పట్టే సమయం?

1) 2 గంటలు
2) 1 గంట
3) 1 గంట
4) గంట

85. రాము సీతకన్న పొడుగైనవాడు. అమర్ కృష్ణ కన్నా పొడుగు, కానీ సీత కంటే పొడుగు కాదు. రాకేష్ రాముకన్నా పొడుగు. వారందరిలో పొట్టి వారు?

1) అమర్
2) సీత
3) కృష్ణ
4) రాము

SAKSHI

w

w

86. ఒక పందెం ముగిసేటప్పటికి ముందు 5 కార్లు, వెనక 5 కార్లు, మధ్యలో ఒక కారు ఉన్నాయి. పందెంలో పాల్గొన్న కార్లు ఎన్ని?

1) 9 2) 5 3) 11 4) 12

87. ఒక ఫోటోను చూస్తూ ఒకతను, నాకు సోదరుడు కానీ సోదరి కాని లేదు, అయితే ఆ వ్యక్తి తండ్రి నా తండ్రికి కుమారుడు అని చెప్పాడు. ఆ వ్యక్తి ఎవరి ఫోటోను చూస్తూ ఉన్నాడు?

1) అతడి కుమారుడిది 2) అతడిదే 3) అతని తండ్రిది 4) అతని తాతది

88. 5 మంది సభ్యులు ఉన్న ఓ కుటుంబ సగటు వయసు 30 సంవత్సరాలు. అందులో ఓ వ్యక్తి మరణించిన తర్వాత వారి సగటు వయసు 20 సంవత్సరాలకు తగ్గుతుంది. అయితే మరణించిన వ్యక్తి వయసు ?

1) 70 సం॥ 2) 80 సం॥ 3) 30 సం॥ 4) 50 సం॥

**89. అన్ని పిల్లులూ కుక్కలు. అన్ని కుక్కలూ బల్లలు కాబట్టి**

1) అన్ని కుక్కలూ పిల్లులు 2) అన్ని బల్లలూ కుక్కలూ

3) అన్ని పిల్లులూ బల్లలు 4) అన్ని బల్లలూ పిల్లులు

90. అన్ని కలాలూ పెన్సిళ్లు. అన్ని పెన్సిళ్లూ కుర్చీలు. కాబట్టి?

1) అన్ని పెన్సిళ్లూ కలాలు 2) అన్ని కుర్చీలూ పెన్సిళ్లూ

3) అన్ని కుర్చీలూ కలాలు 4) అన్ని కలాలూ కుర్చీలు

91. 26 మంది ఉన్న గుంపులో 15 మందికి టీ ఇష్టం. 18 మంది కాఫీ ఇష్టం. రెండూ ఇష్టపడని వారు ఎవరూ లేరు. కాఫీ, టీ రెండూ ఇష్టపడే వారి సంఖ్య?

1) 9 2) 7 3) 5 4) 3

92. మే 1990 శుక్రవారం అయితే 1998 జూన్ 1వ తేదీ ఏ వారం అవుతుంది?

1) గురువారం 2) ఆదివారం 3) సోమవారం 4) శనివారం

93. జైలు మనుషులకు ఎలాగో అలాగే పంజరం వీటికి?

1) చిలుక 2) పక్షులు 3) పిచ్చుక 4) నక్క

w

SAKSHI

w

94. సూర్యుడు వేడికి ఎలాగో చంద్రుడికి పెద్దది అలాగా?

1) నీడ 2) ఉత్తం 3) కాంతి 4) చలువ

95. జంతువులు కలిగి ఉండనిది?

1) చర్మం 2) మెదడు 3) తోక 4) గూడు

96. తలకిందులుగా నిలుచున్న ఓ మనిషి ముఖం దక్షిణం వైపుకు ఉంది. ఇపుడు అతని కుడిచేయి ఏ దిక్కును సూచిస్తుంది?

1) ఉత్తరం 2) పడమర 3) తూర్పు 4) దక్షిణం

97. ముగ్గురు మగవారు, నలుగురు ఆడవాళ్లు కలిసి ఓ పనిని 5 రోజుల్లో పూర్తి చేస్తారు. నలుగురు మగవాళ్ల, ముగ్గురు ఆడవాళ్ల అదే పనిని 4 రోజుల్లో పూర్తి చేస్తారు. అయితే కింది వాటిలో ఏది నిజం?

1) మగవారు,ఆడవారి కంటే సామర్థ్యం లేనివారు 2) మగవారు,ఆడవారి కంటే సామర్థ్యం కలవారు

3) ఇద్దరూ సమాన సామర్థ్యం కలవారే 4) ఏదీ కాదు

98. కింది వాటిలో ఇమడని పదం ?

1) GIJ 2) LNP 3) BDF 4) RTV

99. **MNP : RSU :: CDF :**

1) GHJ 2) HIK 3) HKI 4) JHG

100. కింది సిరీస్‌లో తర్వాత సంఖ్యను గుర్తించండి?

5, 8, 13, 21, 34, 55

1) 79 2) 89 3) 69 4) 99

SAKSHI

w